కర్నూలు | నంద్యాల
వార్త
30 నవంబర్ 2025 ఆదివారం పేజీలు 4

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో.. కార్పొరేట్ స్థాయి వైద్యం : మంత్రి టి.జి. భరత్



**కర్నూలు, హాస్పటల్ నవంబర్ 29 ప్రభాతవార్త :** పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సౌకర్యాలను విస్తరిస్తున్నామని రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ వెల్లడించారు. రూ.41 లక్షల వ్యయంతో ఆధునీకరించిన నాలుగు గదుల పేయింగ్ బ్లాక్‌ను మంత్రి భరత్, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. సూట్ రూమ్ సహా నాలుగు ఏసీ గదులు కార్పొరేట్ హాస్పిటళ్ల స్థాయిలో రూపొందించామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని పేయింగ్ బ్లాక్‌లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. సిరి మాట్లాడుతూ.. ఆధునిక సదుపాయాలతో ఈ గదులను అవసరమైతే ఐసీయూగా కూడా వినియోగించవచ్చని తెలిపారు. సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్లేయింగ్ బ్లాక్ ఆలోచనకు మంత్రి వెంటనే స్పందించి టిజివి సంస్థ నుంచి సిఎస్ఆర్ ఫండ్స్ అందించినందున మూడు నెలల్లోనే పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అధికారులు, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రక్తమోడుతున్న.. రహదారులు..!

- కోటేకల్ మలుపులో దుర్ఘటన
- అక్కడికక్కడే ఐదుగురు మృతి
- మంచు తెరలో రెండు కార్లు ఢీ
- మృతులందరూ ఒకే కుటుంబ వాసులు
- వీరిలో చిన్నారులు ఛిద్రం
- మరో ఇద్దరి పరిస్థితి విషమం











2లో

ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాలు వరుసగా సంభవిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల కర్నూలు ఏసీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనమైన ఘటన మర్చిపోలేని విషాదంగా నిలిచింది. డ్రైవర్ నిర్లక్ష్యం, బైక్ రైడర్ అజాగ్రత్త కలిసి ఆ ప్రమాదానికి కారణమవడంతో అనేక కుటుంబాలు క్షణాల్లోనే చిద్రమైపోయాయి. కానీ ఆ విషాదం జ్ఞాపకం కూడా చెరిగిపోకముందే, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్ గ్రామ మలుపు వద్ద మరో భయంకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని మళ్లీ కలవరపరిచింది. తెల్లవారుజాము జరిగిన ఈ హృదయ విదారక ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

ఎమ్మిగనూరు , ప్రభాతవార్త :



## మంత్రాలయంలో సముదాయాల.. మాయాబజార్..!

- అంతు చిక్కని శ్రీ మఠం సముదాయాలు..
  ఆన్లైన్లో రాఘవేంద్రుడికే ఎరుక..!
- భక్తుల నుండి 5000 నుండి 10000 వరకు
  ప్రవేటు లార్జుల వసూళ్ల దందా
- కాలనీలలో గృహాలను, హోమ్‌స్టేలుగా చేస్తున్న వైనం
- ఇదే అదునుగా భావించి కాసులు దండుకుంటున్న
  సంబంధిత అధికారులు
- రాఘవేంద్ర మొర వినవా అంటున్న భక్తులు
- శ్రీ మఠంకు ధీటుగా పుట్టుకొస్తున్న ప్రైవేటు లాడ్జిలు
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు,

పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం నిత్యం వివిధ రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల నుండి భక్తులు శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై లక్షలాదిమంది విచ్చేస్తున్నారు. తిరుమల తర్వాత రెండో తిరుమల గా గావించిన శ్రీ రాఘవేంద్ర స్వామి జీవ సమాధి అయినటువంటి మంత్రాలయంలో నిత్యం భక్తులు అరకొర వసతులతో సర్దిపెట్టుకొని స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందని వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసే భక్తులు అంటున్నారు. భక్తులకు సముదాయాలు దొరకాలంటే మంత్రాలయం ఒక మాయాబజార్ గా మారిందని భక్తులంటున్నారు.





**మంత్రాలయం, ,నవంబరు 29,ప్రభాతవార్త:** శ్రీ మఠం సముదాయాలు ఆన్లైన్లో బుక్ చేసుకుందామన్న ఎన్ని సముదాయాలు ఉన్నా భక్తులకు అందని ద్రాక్షగా మారిందని విచ్చేసే భక్తులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా ప్రవేట్ లాడ్జిలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న మితిమీరి..

• వివరాలు 2లో



## వామ్మో..వారాలోళ్లు..!

- వడ్డీ మాఫియా గుప్పెట్లో గరీబోళ్ళు
- అవసరానికి ఆదుకుంటారు.. ఆ తరువాత అంతు చూస్తారు



**ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త:** వామ్మో వారాలోళ్లు వస్తున్నారు.. అటు హాడలి పోతున్న వడ్డీ మాఫియా గుపెట్లో గరీబోళ్ళు. వారు అవసరానికి ఆదుకుంటారు ఆ తరువాత అంతు చూస్తారు. అప్పుల ఊబిలో కూరుకు పోతున్న పేద కుటుబాలు. దేశం అభివృద్ధి చెదుతున్నట్లు చెప్పుకుటంఉన్న ఎక్కడ చూసిన పేదరికం కనిపి స్తుంది. మారుమూల పల్లెల్లో తాండాల్లో నిరుపేద కుటుం బాలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పటికి చాల ప్రాంతాలు కూడా పేదరికం అనుభవిస్తున్న కుటంబాలు చేతి వృత్తి తోపాటు వ్యవసాయ కూలీలుగా ఎన్నో పేద కుటం బాు జీవనం సాగిస్తున్నాయి. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు జీవన పోరాటాలు చేస్తునే ఉన్నాయి. వీరి అవసరాలను గుర్తించిన వడ్డీ మాఫియా వారిని ఆదుకున్నట్లుగా కనిసిస్తూ వారి నుండి అధిక వడ్డీలు లాగుతు పీల్చిపిప్పి చేస్తున్న సంఘ టనలు ఎన్నో. వడ్డీ వ్యాపారం ముసుగులో మాఫియాగా ఏర్పడి పట్టణ, పల్లె ప్రాంతా ల్లో గరీబోళ్ళను ఎన్నుకొని వారి అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకొని అసలు ఎన్నాళ్ళు అయిన పెట్టుకోండి మాకు వారం వడ్డీలు మాత్రం చెల్లించండి అంటూ ఓదార్పు మాటలతో వారిని తమ గుపెట్లో పెట్టుకొని జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నరనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదోని, శిరుగుప్పకు చెందిన కొంత మంది ధనవంతులు ఆలూరు పట్టణంలో మకాం వేసి వీరంత చిన్నచితక వ్యాపారాలు చేసుకునే వారిని, కూలీలు చేసుకునే వారిని ఆకట్టుకొని వారికి వారాల వడ్డీలు, డైలీ వడ్డీకి డబ్బులు ఇచ్చి అసలు కంటే వడ్డీనే పదింతలు వసూలు చేసు కుంటు కోట్లకు పడగలెత్తుతు న్నారు. ఒక వ్యక్తికి రూ.10 వేలు కావాలంటే ఇన్సిడెంట్ పేరుతో ముందుగాను రూ.400లు తీసుకొని రూ.9600లు చేతికి ఇస్తారు. తీసుకున్న వారు ప్రతి నెల వెయ్యి నుండి 2వేలు వరకు 12 వారాలు చోప్పున తిరిగి చెల్లించాలి, ఈ మాఫీయా ప్రధానంగా భవన కార్మీకులు, పారిశుధ్య కార్మీకులు, ఇతర కూలీలకు దాదాపుగా వీరికి వారానికి కూలీ డబ్బులు వస్తాయి. వీటిని గుర్తించే వడ్డీ మాఫియా వారు వారికి వడ్డీకి ఇస్తారు. కరెక్టుగా వేతనం అందే రోజు తీసుకున్న వారి ఇంటి వద్ద మోటారు వాహానా లతో నిలబడి తమ వడ్డీలను వసూలు చేసుకుం టారు. ఇవ్వక పోతే వారు నానా హాంగామా చేస్తారు. దీంతో పరువు పోతుందని కూలీ డబ్బులు అంత వారి చేతిలో పెట్టి ఇంటిలో నిత్యావసర వస్తువులు లేక రోగాల బారిన పడి నానా అవస్థలు పడుతున్న సంఘటనలు కనపడుతున్నాయి. ఇలాంటి చిన్న చితక వ్యాపారాలు చేసుకొనే వారికి ప్రభుత్వం ఆదుకుంటే వారి జీవితాలలో వెలుగు వస్తుందని, అలాగే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వడ్డీ మాఫీయా పై తగు చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

## మెగా పేరెంట్స్- టీచర్ మీటింగ్

: జిల్లా వ్యాప్తంగా 1468 విద్యాసంస్థల్లో మెగా పీటీఎం 3.0
: ఉపాధ్యాయులు-తల్లితండ్రులు-విద్యార్థుల మధ్య బంధం బలోపేతం



**కర్నూలు, నవంబర్ 29, ప్రభాతవార్త :** డిసెంబర్ 5న జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ 3.0 నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్య క్రమం మొత్తం 1468 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరుగుతుందని వెల్లడించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధాన్ని బలపరచడం, విద్యార్థుల అభివృద్ధిపై సమగ్ర చర్చ జరగడం మెగా పీటీఎం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కలెక్టర్ వివరించిన ప్రకారం, విద్యార్థుల చదువు తీరు, మానసిక వికాసం, క్రీడా కార్యకలాపాలు, బలహీనతలు, మెరుగుదల దిశలు వంటి అంశాలపై ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల మధ్య చర్చ సాగుతుంది. విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు కలిగిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తారు. అదనంగా క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనలు, కిట్‌లు, సైన్స్ ప్రాజెక్టుల ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. తల్లిదండ్రులు-విద్యార్థులు కలిసి మధ్యాహ్న భోజనం చేయడానికి కూడా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమ నిర్వహణ కోసం 13 రకాల కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అమ్మాయిలకు స్వీయరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సూచనలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డ్రాప్ ఔట్ శాతం ఎక్కువగా ఉండడంతో ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడి చదువు మానివేతలను తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా 7, 8, 9వ తరగతి విద్యార్థులకు బాల్య వివాహాల ప్రమాదాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, సెల్ఫ్ డిఫెన్స్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు హెడ్ మాస్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పాఠశాలలో ఒక మహిళా ఉపాధ్యాయురాలిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో డిసెంబర్ 5 నాటికి సిలబస్ పూర్తి చేసి, ఆ తర్వాత 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సాయంత్రం సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేసి, ఎక్కువసేపు చదువుకునే వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. తదుపరి, ఎమ్ఈఓలు, హెడ్ మాస్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పీటీఎంను విజయవంతం చేయాలని సూచించారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష పిఓ లోక్ నాథ్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా.. కలిసిన ఎంఎల్ఏ

: నియోజకవర్గంలో శాంతి భద్రతలపై జిల్లా ఎస్పీతో సమావేశం



**ఆత్మకూరు,నవంబర్29,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో శాంతి భద్రతలపై పోలీసుల సేవలు అభినందనీయమని శ్రీశైలం నియోజకవర ్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతనంగా పోలీసుశాఖలో ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునిల్ షెరాన్‌ను ఎంఎల్ఏ మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఎస్పీకి పూలపుష్పం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో ఎంతో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రంలో కార్తీక మాసంలో శాంతిభద్రతలపై పోలీసుల సేవలు అభిందనీయంగా ఉన్నాయని కొనియడారు. జిల్లా ప్రజలకు రక్షణ కల్పించే విదంగా విధి నిర్వహణలో పోలీసులు ముందుకు వెళ్తాన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసే విదంగా పోలీసుల పనితీరుపై ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హర్శం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలపై ఎప్పుడుకప్పుడు పర్యవేక్షణ చేస్తూ నేరాలను, ఆసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజలకు అన్ని విదాలుగా సేవలు అందిస్తున్న పోలీసులకు శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, జిల్లా ఎస్పీకి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయంలో నూతన ఒరవడిని సృష్టించేందుకే పంచసూత్రాలు

- రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే



**బండిఆత్మకూరు, నవంబరు 29, ప్రభాతవార్తః** రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వ్యవసాయాన్ని లాభసాటి వ్యవసాయంగా మారే ్చందుకు పంచసూత్రాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పరమటూరు గ్రామంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి పంచసూత్రాలపై రైతులకు వివరిస్తు కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను దివాళ తీసినా అన్ని ఒడుదుడుకులను తట్టుకుని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతిరైతు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచసూత్రాలను పాటిస్తే లాభసాటి వ్యవసాయం వైపు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ పద్మావతి, ఎంపీడివో గాయత్రి, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, మండల తెదేపా కన్వీనర్ లాయర్ కృష్ణారెడ్డి, తెలుగుగంగ ఉపాధ్యక్షులు కంచర్ల మనోహర్ చౌదరి, పరమటూరు సహకార సంఘం చైర్మన్ సాయిబాబారెడ్డి, తెదేపా నాయకులు శేఖర్, జాకీర్ ఖాన్, నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, బైరెడ్డి మధుసూధన్‌రెడ్డి, వివిధ గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే రైతన్న మీ కోసం - ఎమ్మెల్యే



**మిడుతూరు, నవంబరు 29, ప్రభాతవార్త:** రైతుల సమస్యలు పరిష్కారించేందుకే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 24 నుండి 30వ తేదీ వరకు రైతన్న మీ కోసం కార్యక్రమం చేపట్టిందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం మండల పరిధిలోని రోళ్ళపాడు గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం గురించి వివరించి ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా అని ఆయన ఆడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరికైన అన్నదాత సుఖీభవ రాని పక్షంలో సంభంధజత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారించుకోవచ్చునని ఆయన తెలిపారు. అనంతరం సి.ఎం.రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన రోళ్ళపాడు, తిమ్మాపురం, మిడుతూరు గ్రామాలకు చెందిన ఆత్మకూరు లక్ష్మిదేవి, రూ.2,39,305 చెక్కును, షేక్ హుస్సేన్‌బాష రూ.20 వేల, వడ్డె నాగమ్మ రూ.68 వేలు, పి.లింగమయ్య రూ, 35 వేలు, వసుందరకు రూ.23,920ల చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివరామినెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, స్వామిరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ సర్వోత్తమరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుధాకర్‌యాదవ్, మాజీ సర్పంచ్ అయ్యన్న, వీరారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగగేశ్వరావు రాంభూపాల్‌రెడ్డి, రమణారెడ్డి, కడుమూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాన్ని మరిపించేలా అధికార పక్షం హైడ్రామా..!

- ఎమ్మెల్యే వచ్చేలోగా సమావేశం ముగింపు
- రాజకీయ చక్రంలో నలిగిపోతున్న అధికారులు
- మున్సిపాల్టిలో ఏమి జరుగుతుందో అయోమయం
- అర్థాంతరంగా ముగిసిన మున్సిపల్ సమావేశం

2లో



**నందికొట్కూరు,నవంబరు 29,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలు, పట్టణాభివృద్ధిపై చర్చించేందుకు ప్రతి నెల జరిగే పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం శనివారం ప్రతిపక్షాన్ని మరిపించేలా అధికార పక్షంలోని ఓ వర్గం హైడ్రామా నడిపింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 11 గంటలకు ప్రాంభం కావలసి ఉన్న 11.45 అయిన పాలకవర్గం రాక పోవడంతో అధికారులు మాత్రం సీట్లలో కూర్చుండి పోయారు. 11.48కి మున్సిపల్ చైర్మన్ తో పాటు 8 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. మిగిలిన వారు బయటనే ఉండిపోయారు. కార్యక్రమం ప్రారంభంలోనే సమావేశానికి కమీషనర్ రాలేదని సమావేశం జరుగుతుందని తెలిసి రాకపోవడం ఏంటని, ఎవరికి ఇన్‌చార్జ్ ఇచ్చారని చైర్మన్ మండిపడ్డారు. హాజరయిన సభ్యులు నందికొట్కూరు పట్టణంలో రూ.1.30 లక్షలతో నూతనంగా నిర్మించిన కన్వెన్సన్ భవనం ప్రారంభోత్సవానికి నోచుకోవడంలేదని సభ్యులు డిఈ ని నిలదీశారు. ఇంకా కొంత పని పూర్తి కావలసివుందని డీఈ తెలిపారు. భవన నిర్మాణం పూర్తై నాలుగు నెలల క్రితం కాంట్రాక్టర్ మున్సిపల్ కు అప్పగించిన విషయాన్ని పాలకవర్గానికి తెలపలేదని సభ్యులు మండిపడుతు కమీషనర్ సమావేశానికి రాలేదని సభ్యులు ప్రశ్నించారు.



# ఆర్డీఓను నేను అసభ్యంగా దూషించలేదు

**- తహసిల్దార్ బి.శ్రీనువాసులు**

**నందికొట్కూరు,నవంబరు 29,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల తహసిల్దార్ బి.శ్రీనువాసులు ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతిని అసభ్యంగా దూషించాడని కొందరు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఈ విషయంపై ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. సోషల్ మీడియాలో నందికొట్కూరు మండలంలోని కొణిదేల గ్రామానికి చెందిన చిన్న నరసింహయ్య కుమారుడు వెంకయ్య శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవస్థానం కు దీపారాధన, నెయ్యి నివేదన ఖర్చుల నిమిత్తం 343/1లో 6.18 ఎకరాలు ఆ దేవాలయానికి 1976 ఫిబ్రవరి 12న ట్రస్ట్ కు సూదిరెడ్డి వవెంకటరెడ్డికి దానం చేసినట్లు శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం కమిటీలోని సభ్యులు చల్లా వెంకటరెడ్డి, చల్లా ప్రకాష్‌రెడ్డి, పాణ్యం నాగరాజు, వంగల ప్రతాపరెడ్డి, సూదిరెడ్డి మహేష్‌రెడ్డి, తెలుగు వెంకటేశ్వర్లు, వి.ఆంజనేయులు గత నాలుగు సంవత్సరాలుగా ఈ దేవాలయానికి సంభందించిన భూమి కోసం పోరాటం కొనసాగిస్తున్నారని అయితే తహసిల్దార్ బి.శ్రీనువాసులు అలసత్వం, ఆ భూమికి సంభందించిన సాక్షాదారాలతో సహా వారికి సమర్పించిన మరియు ఆర్డీవో దగ్గరికి వెళ్ళి వినతి పత్రం ఇవ్వడంతో ఆర్డీవో దీనిపై నందికొట్కూరు తహసిల్దార్ శ్రీనువాసులు దగ్గరకు పంపారని అయితే తహసిల్దార్ నిర్లక్ష్య ధోరణితో ఆర్డీవోను అసభ్య పదజాలంతో దూషించారని సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అయితే తహసిల్దార్ దగ్గరికి వెళ్ళేటప్పుడు ముందుగానే వీడియో సెల్ ఫోన్‌లో ఆన చేసుకొని రికార్డ్ చేసి వీడియో తీశారు.ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.



**తహసిల్దార్ వివరణ:** ఈ విషయంపై తహసిల్దార్ బి.శ్రీనువాసులును వివరణ కోరగా 2018 డిసెంబరు 26న ఈ భూమి గ్రామ పెద్దలు ప్రజల సమక్షంలో వేలంలో గ్రామానికి చెందిన బెస్త మల్లేశ్వవ్వరీ, గువ్వల లక్ష్మిదేవి ఇద్దరు రూ.20 లక్షలకు కొన్నారని, ఆరోజు వేలం పాట అడ్డుకోకుండా ఇప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ఫిర్యాదు చేస్తున్న ఆరందరు కూడా ఆరోజు వేలం పాటలో పాల్గొని వచ్చిన సొమ్మును తీసుకున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారన్నారు. గతంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఎండోమెంట్ అధికారులాలయానికి ఈ భూమి సంభందంలేదని చెప్పారని తెలిపారు. అయితే ఈ పొలానికి సంభం ధించిన రికార్డులు పరిశీలించామని ఈ పొలం ప్రభుత్వ భూమిగా ఉందని, జిల్లా కలెక్టర్ నివేదిక కూడా ఇచ్చామన్నారు. గ్రామానికి చెందిన వారు కొందరు వారికి అనుకూలంగా నివేదిక ఇవ్వలేదని నాపై కక్ష కట్టారనిఉన్నది లేనట్లు రికార్డులు మార్చి ఇవ్వాలంటే నేను ఎలా చేస్తానని అలా చేయనందుకు ఇలా మా గౌరవ ఆత్మకూరు ఆర్డీవోను అసభ్యంగా మాట్లాడినట్లు వీడియో వైరల్ చేయడం సమంజసం కాదన్నారు. నాపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తు వీడియోలు వైరల్ చేసిన వారిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తహసిల్దార్ తెలిపారు.

# ప్రతిపక్షాన్ని మరిపించేలా అధికార పక్షం హైడ్రామా..!

(మొదటి పేజీ తరువాయి ) : మంత్రి టెలికాన్ఫిరెన్స్ చాంబర్‌లో ఉందని పూర్తి అయిన తరువాత సమాశానికి హాజరు అవుతారని మేనేజర్ తెలిపారు. అయితే చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తో పాటు ఎనిమిది మంది సభ్యులు కమీషనర్ వైఖరికి నిరసన తెలుపుతామని సమావేశం నుండి బయటికి వస్తుండగా కమీషనర్ ఎదురుపడి నేను వస్తున్నానని చెప్పిన సభ్యులు కమీషనర్ కార్యాలయం వద్ద కింద కూర్చోని నిరసన తెలుపు కమీషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం చైర్మన్ విలేకర్లతో మాట్లాడుతు మున్సిపాల్టిలో ఏమి జరుగుతుందో పాలకవర్గానికి తెలుపడంలేదని, దినసరి కూలీలలకు వేతనాలు ఇవ్వడంలేదని, అభివృద్ధి పనులకు బిల్లులు ఇవ్వడంలేదని ఆరోపించారు. అధికార పార్టీలోనే మూడు వర్గాలుగా విడిపోయి ప్రతిపక్ష పాత్ర పోషించడంపై తీవ్ర చర్చనీయాంశమైంది. రాజకీయ చక్రంలో అధికారులు బలి అవుతున్నారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య వచ్చేలోగా సమావేశం అర్ధాంతరంగా ముగియడంతో ఎమ్మెల్యే కార్యాలయంలో కూర్చోని అధికారులను సమస్యను అడిగి తెలుసుకొని ప్రజా సమస్యలపై జరిగే సమావేశాన్ని ఇలా ముగించడం మంచి పద్దతి కాదని సమావేశం జరగక పోవడం వలన ప్రధాన అత్యవసర పనులు ముందుకు సాగేదల అధికారులు పాలకవర్గ సమన్వయంతో పని చేయాలని ఇలా జరగడం దురదుష్టకరమని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూచుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

# మంత్రాలయంలో సముదాయాల.. మాయాబజార్..!

(మొదటి పేజీ తరువాయి ) : అంతస్తులపై అంతస్తులు లేపుతున్న తమకు రావలసిన వాటాలు తమకు అందితే సరే అన్న రీతిలో సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్న తీరు సూచనీయంగా మారిందని భక్తులు అంటున్నారు. అలాగే ప్రైవేటు లాడ్జిలు అంతస్తులపై అంతస్తుల నిర్మిస్తున్న లక్షల్లో సంబంధిత అధికారులకు చేతులు మారుతు న్నాయి అన్న విమర్శలు వినిపిస్తున్నాయి, చివరికి మంత్రాలయములోని పాతూరు,, రామచంద్ర నగర్, రాఘవేంద్ర నగర్, కాలనీలో సైతం గృహాలని హోమ్‌స్టేలు గా మార్చి, వేల సంఖ్యలో వస్తున్న భక్తులకు 2000 నుండి 5000 వరకు ఒక్క రోజుకు భక్తుల నుండి వసూలు చేసి వారి గృహాలను సైతం బాడుగలు ఇస్తున్నారంటే, ఇక్కడి వసతి గృహాలపై ఎంత దందా నడుస్తుందో ఎవరు చెప్పనక్కర్లేదని ఆయా కాలనీవాసులు అంటున్నారు. విచ్చేసే భక్తులు సముదాయాలు దొరకక వేలకవేలు బాడుగుల కట్టలేక ఒక్కరోజు స్వామి దగ్గర నిద్ర చేయలేక నానా ఇబ్బందులు గురవుతూ స్వామి వారిని దర్శించుకునే వెళ్లే భక్తులు ఒకవైపు అయితే, మరోవైపు ఎంత డబ్బులు ఖర్చయినా ఈరోజు రాఘవేంద్ర స్వామి సన్నిధిలో నిద్దర చేయాలని ఆకాంక్షించే భక్తులు మరొకవైపు, అలాగే ఇంత జరుగుతున్న పత్రికల్లో కథనాలు వచ్చిన కథనాలను చూసి అధికారులు సొమ్ము చేసుకుంటున్నారే తప్ప భక్తుల కష్ట సుఖాలు పట్టించుకోవటం లేదని స్వామివారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులు అంటున్నారు. సాక్షాత్తు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులే భక్తులకు సముదాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, శ్రీ మఠంకి ధీటుగా పుట్టగొడుగుల్లా ప్రైవేటు లాడ్జిలు పుట్టుకొస్తున్న, శ్రీ మఠం సముదాయాలు భక్తులకు అందుబాటు లేకపోవడమే ఎందుకు నిదర్శనం అని భక్తులు అంటున్నారు. అలాగే సాక్షాత్తు ప్రధానమంత్రి మోడీ నోట రాఘవేంద్రుడి మాట అన్న నినాదం వినబడిన, హిందూధర్మం అంటూ శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై విచ్చేసి భక్తులకు ఇంతటి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న చోద్యం చూస్తున్నారు తప్ప భక్తుల సౌకర్యాలు తీర్చటంలో శ్రీ మఠం అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు గుప్పిస్తున్నాయి, అంతేకాకుండా ప్రైవేట్ లాడ్జలకు అంతస్తులపై అంతస్తులు నిర్మించుకుంటున్న వారి దగ్గర డబ్బులు దండుకొని వారిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చేస్తున్నారని అంతస్తులపై అంతస్తులు నిర్మించుకునేందుకు ఎవరు పర్మిషన్ ఇచ్చారో ఎవరికీ తెలియడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై విచ్చేసిన భక్తులపై చొరవ తీసుకొని వారికి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, లేనిపక్షంలో మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికే తీరని చెడ్డ పేరు వచ్చేలా ఉందని ప్రజలు అంటున్నారు వివిధ రాష్ట్రాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు శ్రీ మఠం పీఠాధిపతులు, విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చూడాలని భక్తులు కోరుతున్నారు మరి ఎవరు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి,

# అధికారుల పర్యవేక్షణ లోపంతోనే.. నీరుగారుతున్న ఎత్తిపోతల పథకాలు..!



**కొత్తపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామంలో ఉన్న సంగమేశ్వరం, శివపురం ఎత్తిపోతల పథకం నుంచి గుమ్మడాపురం, శివపురం, సింగరాజుపల్లె గ్రామాలకు చెందిన మోటర్ నుంచి నీరు అందడం లేదని శనివారం ఎత్తిపోతల పథకం ముందు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్న కోతల తరువాత విత్తనాలు నాటుకునేందుకు సిద్ధం చేసుకొని నీటి కోసం ఎదురుచుస్తున్నామన్నారు. ఎత్తిపోతల పరిధిలో సాగుచేసిన కంది, మునగతోటలు పూత దశలో ఉన్నాయని నీరు లేకపోతే పూత రాలిపోతుందని రైతులు అవేదన వ్యక్తం చేశారు. నిండా నీరున్నా కమిటీ సమన్వయ లోపం, అధికారుల పర్యవేక్షన లోపంతో నిరుపయోగంగా మారుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగుచేసిన పంట అధికవర్షాలతో దెబ్బతిని తీవ్రనష్టం వాటిల్లిందన్నారు.కనీసం ఇప్పుడైనా నీరు అందితే రబీ పంటతోనైనా నష్టాన్ని పూడ్చుకునే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే దృష్టిసారించి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# జిఐఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటి ఎంపీడివోగా చంద్రమౌళి



**బండిఆత్మకూరు, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలద్వారా మెరుగైనసేవలు అందించేందుకు వాటివ్యవస్థను పెంపొందించడానికి జిఐఎస్‌డబ్ల్యుఎస్ శాఖను ఏర్పాటు చేసింది. అందుకోసం మండలానికి ఒక డిప్యూటి ఎంపీడివోను, ఇద్దరు సహాయకులను నియమిం చింది. బండిఆత మ్కూరు మండలపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చంద్రమౌళిని డిప్యూటి ఎంపీడివోగా నియమించింది. ఈమేరకు డిప్యూటి ఎంపీడివో గా పదోన్నతి పొందిన చంద్రమౌళిని మండల పరిషత్ సిబ్బంది అభినందించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషిచేస్తానని తెలిపారు.

# మోటర్ సైకిల్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

**రుద్రవరం, నవంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని బీరవోలు గ్రామ సమీపంలో మోటార్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొట్టిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈసంఘటనలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు శిరివెళ్ళ మండలం చెన్నూరు గ్రామానికి చెందిన శివరాం అనే వ్యక్తి మోటార్‌సైకిల్‌పై యల్లావత్తుల గ్రామం నుంచి బీరవోలు గ్రామం వస్తుండగా ఎదురుగా ట్రాక్టర్ వచ్చి అకస్మాత్తుగా మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టడంతో ఆతనికి తీవ్రగాయాలు అయ్యాయన్నారు. దీంతో గ్రామస్థులు 108 వాహనానికి సమాచారం అందించడంతో సిబ్బంది ఈఎంటి శ్రీనివాసులు, ఫైలెట్ ప్రవీణ్‌కుమార్ అక్కడికి చేరుకొని బాధితునికి ప్రథమచికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# దైవదర్శనంతో పాటు ప్రాణదాతలుగా మద్దిలేటయ్య భక్తులు



**బేతంచర్ల, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవి పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి వచ్చిన భక్తులు దైవదర్శనంతో పాటు ఈవో రామాంజనేయులు వినూత్నరీతిలో రక్తదానానికి శ్రీకారం చుట్టిన కార్య క్రమంలో భాగస్వాములై ప్రాణదాతలుగా ప్రశంసలు పొందుతున్నారు. శనివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నంద్యాల బ్లడ్ బ్యాంకు వారు ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో విరివిగా భక్తులు రక్తదానం చేశారు. ఈవో రామాంజనేయుల సైతం స్వయంగా రక్తదానం చేసి భక్తులకు స్ఫూర్తిగా నిలిచారు. దైవదర్శనానికి వచ్చిన భక్తులతో రక్తదానం లాంటి సేవా కార్యక్రమాలు చేయించాలనే ఈవో ఆలోచన పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయా కార్యక్రమాల్లో బ్లడ్ బ్యాంకు సిబ్బంది అచ్చు, మనోహార్, మధు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



**చాగలమర్రి, నవంబరు 29, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలో కుటుంబ కలహాలతో దూదేకుల దస్తగిరి (27) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల సమీపంలో నివాసం ఉంటున్న దస్తగిరికి మూడేళ్ళ క్రితం వివాహం అయిందని ఇతనికి ఐదు సంవత్సరాల కుమార్తె ఉందన్నారు. ఇటీవల కుటుంబ కలహాలు ఏర్పడడంతో శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని మృతిచెందినట్లు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# అంబరాన్ని అంటిన ఎస్ఆర్ కళాశాల వారోత్సవాలు

**కర్నూలు విద్య, నవంబరు 29, ప్రభాతవార్త:** నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ అయినటువంటి ఎస్ ఆర్ కళాశాలలో అనువల్ సెల బ్రేషన్స్ జోనల్ ఇంచార్జీ రఘువీర్, ప్రిన్సిపాల్ ఏ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథులుగా ఆర్ఐఓ లాలప్ప, సిఐ ఎస్ తేజమూర్తి, ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొని వారి యొక్క అనుభవోత్సకమైన సలహాలు, సూచనాలు ఇవ్వడం జరిగింది. కళాశాల్లో చదువు నందు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే అధ్యాపకులకు కళాశాల బృందాన్ని ఘనంగా సన్మానించారు. సెలబ్రేషన్స్‌లో విద్యార్థులు వారి ఆటపాటలతో అలరించారు. కళాశాల జోనల్ ఇంచార్జీ రఘువీర్ మాట్లాడుతూ ఎస్ఆర్ కళాశాల గత 50 సంవత్సరాలుగా మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో నాణ్యమైన విద్యను అందిస్తు ఎస్ఆర్ కళాశాల చదువునందే కాక ఇటువంటి కల్చరల్ యాక్టివిటిస్‌కు ప్రాధాన్యత ఇస్తు విద్యార్థులకు అన్నిరకాలుగా సహకరిస్తుందని తెలిపారు.

# బోల్తా పడిన కర్ణాటక బస్సు ఇద్దరికి గాయాలు



**తుగ్గలి,నవంబరు 29,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని రైల్వే స్టేషన్ సమీపాన బెంగుళూరు నుండి మంత్రాలయం వెళుతున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆర్టీసీ బస్సు కెఎ 43ఎఫ్ 0834 నెంబరు గల బస్సు శనివారం తెల్లవారుజామున బోల్లా పడగా ఇద్దరికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాద విషయం తెలియగానే రూరల్ సి.ఐ.పులి శేఖర్, ఎస్సై బాలనరసింహులు సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గురైన బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. బస్సు స్టీరింగ్ రాడ్ విరిగి పోవడంతో డ్రైవర్ బస్సును అదుపు చేయలేక పోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సిఐ తెలిపారు. కిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సిఐ తెలిపారు.

# రిటైండ్ ఉద్యోగి దారుణ హత్య?



**నంద్యాల, నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాలకు చెందిన రిటైండ్ ఉద్యోగి పుల్లయ్య దారుణ హత్యకు గురయ్యాడని మయూడవ పట్టణ పోలీసులు అంటున్నారు. హత్య గావించబడ్డ పుల్లయ్య ఈ నెల 19న తేదిన కనిపించకుండా పోయాడని కుమారు అదత్య పోలీసులకు పిర్యాదు చేశాడు.అయితే శనివారము మధ్యహ్నము గోస్పాడు మండలం రాయపాడులోని కుందూనది లో పుల్లయ్య మృత దేహము లభ్యమైందని చెప్పారు. అయితే మృత దేహముపడి ఉన్న తీరును గమనిస్తే గొంతుకు తాడు బిగించి హత్య చేసినట్లు తేలిందన్నారు. ఎవరు డబ్బుల కోసం ఈ హత్య చేసి ఉంటారని అంటున్నారు.ఈ మేడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదలో రైడీ షీటర్లు, మరికొంత మందిపై అనుమానము ఉందని అ కోణములోదర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు చెప్పారు.

# ఎన్నికల నామినేషన్లపై ఉత్కంఠ

**చాగలమర్రి, నవంబరు 29,ప్రభాతవార్త:**

మండలంలోని డీవనిపెంట పాల సొసైటికి ఖాళీ ఏర్పడ్డ రెండు డైరెక్టర్ల స్థానికి శనివారం నామినేషన్ల ప్రక్రియ జరగాల్సి ఉంది. ఉదయం నుండి మధ్యాహ్నం నిర్ణిత సమయం వరకు ఎన్నికల అధికారి రాకపోవడంతో నామినేషన్ నిర్వహించలేదు. సంబంధిత ఎన్నికల అధికారికి నామినేషన్లకు గైర్హాజరయ్యారు. దీంతో నామినేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో ఎన్నికల కేంద్రం తులుపులు తెరవకపోవడంతో వాయిదా వేశారా లేక ఏకగ్రీవంగా నిర్ణయిస్తారా అనే ఉత్కంఠ నెలకొంది.

# తుగ్గలి లోని రైల్వే వంతెనలో నిలిచిపోయిన లారీ



**తుగ్గలి,నవంబరు 29,ప్రభాతవార్త :** తుగ్గలి లోని రైల్వే వంతెన వద్ద ఏర్పడిన భారీ గోతులలో లారీ సాంకేతిక సమస్య తలెత్తి నిలిచి పోయింది. దీంతో ఆ మార్గగం గుండా వెళుతున్న వందలాది వాహనాదారుల రాకరోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుమార్లు రైల్వే వంతెనలో భారీ వాహనాలు కార్లు నిలిచి పోయినప్పటికి ఎవ్వరు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు, వాహనాల దారులు వాపోతున్నారు. పలుమార్లు తుగ్గలిలోని రైల్వే వంతెన వద్ద వాహనాదారులు, ప్రయాణికులు గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను వివిధ పత్రికలలో కథనాలు ప్రచురించినప్పటికి కనీసం అధికారులు ఏమాత్రం స్పందించడంలేదని పలువురు మండిపడుతున్నారు. రైల్వే వంతెన వద్ద ఏర్పడిన గోతులలో బైకు ప్రమాదాలు జరిగి చాల మంది ఆసుపత్రుల పాలయ్యారు. ఇప్పటికైన అధికారులు స్పందించి బ్రిడ్జి వద్ద మరమ్మత్తులు చేపట్టాలని స్తానికులు కోరారు.

# రాళ్ళవాగు అక్రమణపై సర్వే



**వెలుగోడు,నవంబరు 29,ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆక్రమణకు గురైన వెలుగోడు రాళ్ళవాగు సర్వేను శనివారం అధికారులు ప్రారంభించారు. అధికారుల సర్వేతో అక్రణలకు పాల్పడిన వారి గుండెళ్ళలో రైల్లు పరిగెడుతున్నాయి. భారీ, మోస్తారు వర్షాలు కురిసినప్పుడు రాళ్ళవాగు అక్రమణలకు గురి కావడంతో వవర్షపు నీరు భారీగా రావడం వలన కాలేజి, బైపాస్ రోడ్డు వర్షం నీటితో చెరువులను తలపించగా మెయిన్ రోడ్డులోని పెట్రోలు బంక్ ముందర వాహనాలు కూడా వెళ్ళలేని పరిస్థితి. ఈ వర్షం నీరు ద్వారకా నగర్, లక్ష్మీనగర్ లోని గృహాలలోకి చేరడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడల్లా ఈ పరిస్థితి తలెత్తడంతో ప్రజలు విసుగెత్తి పోతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేక పోయింది.గ్రామ సిబ్బందితో కలిసి సర్వే నిర్వహిస్తున్నారని రెండు మూడు రోజులలలో రాళ్ళవాగు సమస్య బయటపడుతుందని స్తానికులు చర్చించుకుంటున్నారు.

# చంద్రన్న పాలనలో రైతులు సుభిక్షం



**వెలుగోడు,నవంబరు 29,ప్రభాతవార్త:** రాష్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో రైతులు సుభిక్షమని టిడిపి మండల అధ్యక్షుడు ముల్లా అబ్దుల్ కలాం తెలిపారు. శనివారం మండల పరిదిలోని బోయరేవుల గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. అందులో బాగంగా నాయకులు ఇంటింటికి తిరిగి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద రూ.7 వేలుజమచేయడం జరిగిందని, ఇంకా ఎవరికైన రాని పక్షంలో సంభంధజత అధికారులను కలవాలని నాయకులు సూచించారు. అనంతరం కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న పథకాలను వివరించారు. మండల ఏవో స్వాతి, తెదేపా నాయకులు సూర్యనారాణరెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, రఫి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గిరిజన పాఠశాల క్రీడాకారులకు కలెక్టర్ ఆర్థిక సహాయం



**ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో ఉన్న ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాల మరియు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉన్నటు వంటి క్రీడాకారులకు కర్నూలు జిల్లా కలెక్టర్ డా.సిరి రూ.10 వేల చెక్కును క్రీడాకారులకు ఇచ్చినట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి డి.రమేష్ తెలిపారు. గిరిజన ఆశ్రమ ఉనన్నత పాఠశాల మరో విద్యార్థి టి.సంజీవ్‌రాజుకు కూడా కలెక్టర్ రూ.5 వేలు చెక్ ఇవ్వడం జరిగిందని ఈ పాఠశాలల నుండి ప్రతి సంవత్సరం జిల్లా జోన్, రాష్ట్రస్థాయి క్రీడల్లో రానిస్తున్నారని, వారికి ప్రోత్సాహం కోసం ఎంపిక అయిన క్రీడాకారులు పి.ఐశమ్మా, బి.వైష్ణవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ కె రేఖామణి, జమ్మన్న ఆధ్వర్యంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమేష్ రూ.10 వేల చెక్కును , రూ.5 వేల చెక్కును విద్యార్థినీలకు అంజేశారు. వైస్ ప్రిన్సిపాల్ మెర్రి ఫ్లోరెన్సీ, వార్డెన్ మల్లేశ్వరీ, స్కూల్ స్టాఫ్ రాజేంద్ర, మల్లికార్జున, పరమేష్, లిఖిత, రంగమ్మ, సుగుణ, సంగీత, సూర్యప్రకాష్, విజయకుమారి, పెద్దయ్య, శంకర్, రామన్న, అరుణ, వ్యాయామోపాధ్యాయులు క్రిషష్ణ, శివ, ప్రతాప్ పాల్గొన్నారు.

# కళ్యాణ్‌పై పోక్సో కేసు నమోదు చేయాలి



**మిడుతూరు,నవంబరు 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన సరళాదేవి అనే మైనర్ బాలికను మాయమాటలతో నమ్మించి తల్లిని చేసిన బోయ కళ్యాణ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర రావు, టి.గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మిడుతూరు పోలీసు స్టేషన్ ఆవరణంలో భాధితురాలుతో కలిసి విలేకరులతో వారు మాట్లాడుతు 10.బొల్లవరం గ్రామానికి చెందిన బోయ కళ్యాణ్ 10వ తరగతి వరకు చదువుకొని ట్రాక్టర్ నడుపుతు జీవనం చేస్తున్నాడని మైనర్ బాలిక సరళాదేవిని రెండు సంవత్సరాలుగా పెళ్లి చేసుకుంటానని శారీరకంగా అనుభవించి ఇప్పుడు తనకు ఏమి తెలియదని మోసం చేస్తు తప్పించుకునేందుకు చూస్తున్నాడని కావున వెంటనే అతనిపై కేసు నమోదు భాధితురాలికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోపాల్, వెంకటరమణ, సుధాకర్నఆయుడు, ఎం.స్వాములు,నాగేశ్వర్‌రావు, మధు పాల్గొన్నారు.

# యల్ఐసి ఏజెంటు అత్మహత్య?

**; కారణము అముగ్గురే అంటున్న బాదితుడు**



**నంద్యాల, నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి ;** నంద్యాల పట్టణంలోని కమ్మెత శ్రీనివాసులు శనివారము తెల్లవారుజామున యల్ఐసి ఏజెంట్టు గడ్డి మందు తాగి అత్మహత్య యత్నము చేయడముతో అతనిని హుటా హుటిన అసుపత్రికి తరలించి వైద్యము అందిస్తున్నారు. అయితే నా అత్మహత్యకు కారణము అ ముగ్గురే అంటు సంచలన అరోపనలు చేస్తు పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు ప్రకారము నంద్యాలలో యల్ఐసి ఏజెంటు కమ్మెతశ్రీనివాసులు (కోడ్‌నెంబరు 1825=65) పాటే భువనేంద్ర,రామకృష్ణ అనే వారు తాను విచారణలో నిజాలను వెల్లడించాననే కారణములో తనపై అశ్లీల పదజాలం జాతి అధారితదూషణలు మరియు ప్రాణహానీ బెదిరింపులు చేస్తున్నట్టు పిర్యాదు చేశారు. అసుపత్రిలో చికిత్స పొందుతూ సంచలన అరోపనలు చేశాడు. నేను అత్మహత్య చేసుకోవడానికి అ ముగ్గురు ఉద్యోగుల వేదింపులే కారణమని పోలీసులకు వాగ్మూలము ఇచ్చాడు. తాపు ఓపన్ హార్ట్ సర్జరీ బిపి ఘగర్ వ్యాదిగ్రస్తుడని ఈచర్యలు తనపై తీవ్రమైన మానసిక వేదింపులకు కారణమాయ్యాయని తీవ్రభయం ఏర్పడిందని పోలీసులకు బాదితుడు శ్రీనివాసులు తెలిపారు. అయితే ఇతని పరిస్థితి విషమంగా ఉండటముతో మెరుగైన వైద్యము కోసం కర్నూలుకు తరలించారు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పుస్తకాల పట్ల ప్రేమ, చదువు జ్ఞానవికాస లక్ష్యానికి ప్రేరణ



**రుద్రవరం, నవంబరు 29, ప్రభాతవార్త:** రుద్రవరం ఆదర్శపాఠశాలలో నిర్వహించిన ఓపెన్ లైబ్రరి కార్యక్రమం ఎంతో విజయవంతంగా శనివారం ముగిసిందని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు హాబిబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, లైబ్రెరిలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటూ జ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. విద్యార్థులు వివిధ అంశాలపై పుస్తకాలను చదివి తమ అభిరుచులను అలోచనలను పంచుకున్నారు. పుస్తకాల పట్ల ప్రేమ,చదువు, అలవాటు చేసుకోవడం వల్ల జ్ఞాన వికాస లక్ష్యంగా జ్ఞానవికాసాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకపఠం విద్యార్థుల భవిష్యత్తు నిర్మించే పునాది అన్నారు. పాఠశాలలో ఓపెన్ లైబ్రరి ద్వారా ఐదు మంది ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపాల్ రజని, రాజ్‌కుమార్, కిరణ్‌కుమార్, సుప్రియ, గౌతమిని ముందుండి బాగ చక్కగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చదువు పెంపొందుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులందరికి, కార్యక్రమంలో పాల్గొన్న విదార్థులకు పాఠశాల తరుపున అభినందనలు తెలిపారు. బ్రేడ్ సొసైటి సమగ్రశిక్ష వారు అందించిన పుస్తకాలు పిల్లలు బాగ చదివారన్నారు. వారికి కూడ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రక్తమోడుతున్న.. రహదారులు..!

(మొదటి పేజీ తరువాయి ) : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరధిలోని కోటికల్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహోసహళి చెందిన వెంకటేష్ (76) మీనాక్షి (32) సతీష్ (34) బనిత్ (5), రుత్విక్ (4)గా గుర్తించారు. చిక్కహోసహళి చెందిన ఏడుగురు.. కారులో మంత్రాలయం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు. రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి వైద్య సాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు. ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు. మృతుల వివరాలను తెలుసుకున్నారు. రోడ్లపై వేగం, అజాగ్రత్త, అప్రమత్తత లోపం ఎలా క్షణాల్లోనే ప్రాణాలను బలితీస్తుందో ఈ ఘటన మరోసారి నిరూపించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. తరచూ జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ శాఖ మరింత కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. రోడ్డు నియమాలను పాటించడం, వేగం నియంత్రణలో ఉంచడం, అలసటగా ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటూ అధికారులు కూడా సూచిస్తున్నారు. ఈరోడ్డు నందు అనేకమంది ప్రాణాలు పోతున్నాయని అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఈ రోడ్డుపై ప్రమాదాలు నిలవరించే విధంగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సర్పంచ్ రామచంద్రుడును పరామర్శించిన ఎమ్మెల్యే



**బండిఆత్మకూరు, నవంబరు 29, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండల పరిధిలోని సంతజూటూరు గ్రామానికి చెందిన యలగల రామచంద్రుడు చాతిలో రంధ్రాలు ఉండడం వల్ల స్టంట్స్ వేయడం జరిగింది. సమాచారం తెలుసుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శనివారం సంతజూటూరులోని సర్పంచ్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి తన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ధైర్యంగా ఉండాలంటూ హితవు పలికారు. తన ఆరోగ్యపరిస్థితి తెలుసుకొని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పరామర్శించడం ఆనందంగా ఉందని సర్పంచ్ యలగల రామచంద్రుడు అన్నారు. గ్రామ తెదేపా నాయకులు పలుచాని మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎద్దుల బండిని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు



**మంత్రాలయం, నవంబరు29, ప్రభాతవార్త;** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరంలో ఉన్న తుంగభద్ర నదిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ ప్రైవేట్ బస్సు ఎద్దుల బండిని వేగంగా వెళ్తూ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు రైతులకు గాయాలు కాగా, ఓ ఎద్దు మృతి చెందింది. మరో ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. ఎద్దుల బండి పూర్తిగా ధ్వంసమయ్యింది. వివరాల మేరకు.... మాధవరం గ్రామానికి చెందిన పైబావి వీరేష్, భీమరాజు అనే ఇద్దరు రైతులు కర్ణాటకలోని తుంగభద్ర అనే గ్రామంలో పశుగ్రాసం నిమిత్తం ఎద్దులబండిలో తుంగభద్ర నది వంతెనపై వెళ్తున్న సమయంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన గ్రీన్‌లైన్ ట్రావెల్స్ బస్సు ఎద్దులబండిని వెనక నుంచి అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ ఎద్దు అక్కడికక్కడే మృతిచెందింది. మరో ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే భీమరాయ అనే రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం నిమిత్తం రైతును ఆదోని ఆసుపత్రికి తరలించారు. మరో రైతు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఎద్దుల బండి పూర్తిగా ధ్వంసమయ్యింది. ఈ ప్రమాదంలో రైతుకు రూ.2 లక్షలు దాకా ఆస్తి నష్టం వాటిల్లింది. సమాచారం తెలుసుకున్న మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రమాద వివరాలను సేకరించారు. అయితే ప్రమాదం కర్ణాటక పరిధిలో జరగడంతో ఇడపనూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తు, అతి వేగమే కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

# ముమ్మరంగా నాగాబందీ మీకోసం మీపిల్లల కోసంహెల్మెట్ దరించండి

**కోవెలకుంట్ల, నవంబరు 29,ప్రభాతవార్త ;**

మీ కోసం మీ పిల్లల కోసం హెల్మెట్ దరించి వారి జీవితాలనురోడ్డునపడకుండా చూడలని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు.ఉమ్మడి జిల్లాల డిఐజి, యస్‌పి, అళ్లగడ్డ, డియస్‌పి, కోవెలకుంట్ల సిఐ హనుయిమంతు నాయక్ అదేశాల మేరకు శనివారము పట్టణంలో నాగా బందీ చేపట్టారు. అంటే మోటారు బైకులతో పాటు, కార్లను కూడా ముమ్మమరంగా చెక్ చేశారు. ఈసందర్భముగా హెల్మెట్ లేనివారికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా హెల్మెట్ మనిసి జీవితమునకు ఒక రక్షణ కవచము లాంటిదని దానిని దరించి సురక్షితముగా ప్రయాణము చేయాలని చెప్పారు. అది లేక పోతే మీరు ఇంటి నుండి తిరిగి వచ్చే వరకు మీ పిల్లలు టెక్షన్ పడుతుంటారని అనుకోని విదముగా జరుగకూడదని జరిగితే మీ పిల్లల జీవితాలు రోడ్డున పడతాయని చెప్పారు.



# అన్నదాతలకు అండగా ప్రభుత్వం

– ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**గడివేముల, నవంబరు29, ప్రభాతవార్త;** అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గని గ్రామంలో శనివారం రైతన్న మీకోసం కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను రైతులకు అందజేస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, వాటి ప్రయోజనాలను రైతులకు వెల్లడించారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పంచసూత్రాల విధానాన్ని అమలు చేస్తోందన్నారు. పురుగు మందులు, కెమికల్ ఫర్టిలైజర్స్ వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. ద్రవ జీవామృతం తయారీని పరిశీలించారు. అలాగే రైతులకు నవధాన్యాల కిట్, ప్రభుత్వ సబ్సిడీ పశువుల దానాను అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, వంగాల శ్రీనివాసరెడ్డి, పాణ్యం మార్కెట్‌యార్డు చైర్మన్ ఎ.గీతాయాదవ్, మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, సీతారామిరెడ్డి, వంగాల మురళీమోహన్‌రెడ్డి, వై.హర్షవర్ధన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ నాయకుఉలు, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, తహసీల్దార్ వెంకటరమణ, ఏఓ జి.కె.పవన్ కుమార్, వెటర్నరీ డాక్టర్ సాయిహరిణి, ఈఓఆర్‌డీ మహిధర్‌రెడ్డి, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెట్ సుబేతుల్లా, వ్యవసాయ విస్తరణాధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రభావతమ్మ, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

**– మూల పెద్దమ్మ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**– ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా దేశం రమణారెడ్డి ప్రమాణ స్వీకారం**

గడివేముల మండలకేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మూలపెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మరియు మెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారి హరిశ్చంద్రారెడ్డి నూతనంగా ధర్మకర్తల మండలి చైర్మన్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైె ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నిస్వార్థంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. పీఏసీసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి మాట్లాఉడతూ అమ్మవారి ఆలయ ఆర్చిలు త్వరలోనే నిర్మిస్తామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అందుకు తనవంతుగా సహకరిస్తామన్నారు. అలాగే గడివేములలో పెద్ద సమస్య అయిన ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో బైపాస్ రోడ్డు మంజూరు చేయలేకపోయారన్నారు. త్వరలోనే బైపాస్ రోడ్డుకు సంబంధించిన భూమిపూజ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని దేశం సత్యనారాయణరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఇప్పుడు రూ.36 కోట్లు వ్యయం అవసరమవుతుందని, తి త్వరలోనే మంజూరు చేయించి అలగనూరు రిజర్వాయర్ కట్ట నిర్మాణం చేసి రైతులకు సాగు, తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. పీఏసీసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మండలాధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, సీనియర్ నాయకుడు సీతారామిరెడ్డి, ఆలయ ఈవో రామలింగారెడ్డి, పాణ్యం మార్కెట్‌యార్డు చైర్మన్ అంగజాల గీత, డైరెక్టర్ మంజునాథ్, వడ్డు లక్ష్మీదేవి, గడివేముల మండల జనసేన అధ్యక్షులు చంద్రమోహన్, రఫిక్, బీజేపీ పార్టీ మండలాధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య, దేశం నరేంద్రరెడ్డి, షఫీ, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదోని జిల్లా అవశ్యకతపై..



**ఆదోని, నవంబర్ 29, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని శనివారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆదోని జిల్లా అవశ్యకత పై ఆదోని జిల్లా పై ప్రజల్లో దశాబ్దాలుగా ఉన్న ఆకాంక్ష ను తెలియజేస్తూ అన్ని అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అందులో బాగంగా పలు విషయాలు తెలియజేస్తూ ఆదోని ప్రాంతం. 160 సంవత్సరాల పైబడ్డ అతి పురాతనమైన మున్సిపాలిటి అని, అతి పెద్ద వ్యవసాయ మార్కెట్, చెన్నై, ముంబయి బ్రాడ్జ్ లైన్, గుంతకల్లు, తుంగభద్ర స్టేట్ హైవే, వాణిజ్యపరంగా చాలా పేరొందిన ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని ఆదోని డివిజన్ పరిధిలో ఉన్న ఎమ్మిగనూరు ఆలూరు పత్తికొండ మంత్రాలయం నియోజకవర్గాల ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. కావున ఆదోని జిల్లాగా ఏర్పాటైతే విద్యా, వైద్య, సాగునీరు, వాణిజ్య ఉద్యోగ అవకాశాలు మెరుగుపడి ఆదోని జిల్లా ఏర్పాటైతే ఇతర 4 నియోజకవర్గాలకు 30 కి.మీ. దూరంలోనే జిల్లా కేంద్రం అందుబాటులో ఉంటుంది అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో ఉంటూ దురా భారం తగ్గుతాయని మెరుగైన వసతులు ,మౌలిక సదుపాయాలు కలిగే అవకాశాలు ఉన్నందున ఆదోని ప్రాంతానికి ప్రత్యేక జిల్లా హోదా ఇవ్వడం అత్యవసరం ఆదోని ని జిల్లాగా ప్రకటించి ప్రజల ఆకాంక్షలను తీర్చాలని కోరడమైనది. ఇందుకు చంద్ర బాబు నాయుడు సానుకూలంగా స్పందించారు అన్నారు.

## డోన్‌లో ఉపాధ్యాయుల క్రీడలు



**డోన్, నవంబర్ 29: ప్రభాతవార్త :** శనివారం డోన్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల ఉపాధ్యాయుల క్రీడలను ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారులు ప్రభాకర్, రఘు నాయక్, ప్రధానోపాధ్యాయులు రామ నరసప్ప, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మై మున్నీసా పాల్గొని క్రీడలకు శుభారంభం చేయించారు. పురుష ఉపాధ్యాయుల కోసం క్రికెట్, మహిళా ఉపాధ్యాయుల కోసం త్రోబాల్ పోటీలు నిర్వహించగా మండలంలోని మొత్తం 60 మంది ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన వారిని డోన్ మండల జట్లుగా ఎంపిక చేసినట్టు అధికారులు తెలిపారు. ఎంపికైన జట్లు వచ్చే డిసెంబర్ 13, 14 తేదీల్లో జరగనున్న డోన్ డివిజన్ స్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందని మండల విద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ మండలం కోఆర్డినేటర్ తి. శ్రీనివాసులు, మండల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నౌలేకల్ టిడిపి సీనియర్ నాయకుడు నరసయ్యను పరామర్శించిన నరవ.!



**పెద్దకడబూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న నౌలేకల్ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత నరసయ్య ను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పరామర్శించారు గత కొద్దిరోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నరసయ్య ను శనివారం నౌలేకల్ గ్రామము లో ఇంటికి వెళ్లి పరామర్శించి అనారోగ్యం పై అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు మంచి వైద్యం చేయించుకుని తొందరగా కోలుకోవాలని కోరారు గ్రామంలో టిడిపి బలోపేతానికి సహకారం అందించాలన్నారు అనంతరం గ్రామంలో రైతన్న..కోసం కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలను రైతుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు మీసేవ ఆంజనేయులు మల్లికార్జున నౌలేకల్ టిడిపి నాయకులు మానప్ప డీలర్ నరసింహులు లక్ష్మన్న పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల గురించి మాట్లాడతారా ?

: సమస్యలపై అధికారులతో చర్చిస్తారా?



**చిప్పగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** రాజకీయ పార్టీల గురించి మాట్లాడతారా? సమస్యలపై అధికారులతో చర్చిస్తారా? మండల సర్వసభ్య సమావేశం సమస్యలపై చర్చించడానికి, రాజకీయ పార్టీల గురించి మాట్లాడాలనుకుంటే మరొకసారి మీటింగ్ పెట్టుకుని మాట్లాడదామండి అని ఆ గ్రామాల సర్పంచులను ఉద్దేశించి ఎంపీపీ జూటూరు హేమలత ఆందోళన చెందారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జూటూరు హేమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో అల్లా బా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజెండా అంశాలను ఆయా శాఖల అధికారులు చర్చిస్తుండగా కొంతమంది సర్పంచులు రాజకీయ పార్టీల గురించి మాట్లాడుతుండగా సమావేశాల్లో రాజకీయ పార్టీల గురించి మాట్లాడటం ఎందుకు సమస్యలపై మాట్లాడండి మండల సమావేశం అంటే మూడు నెలలకు ఒకసారి మండలంలోని గ్రామాల్లో సమస్యలు ఏమైనా ఉంటే సభ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అన్నారు. రాజకీయ పార్టీల గురించి ఇలా మాట్లాడటం ఇంతవరకు సబబు అని ప్రశ్నించారు. మండల సమావేశాల్లో సమస్యలు మాత్రమే మాట్లాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, ఎంపీడీవో అల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, డాక్టర్ అఫ్రోచ్ జహాన్, ఆయా శాఖల అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో పర్యాటక కేంద్రంగా కోడుమూరు



**కోడుమూరు,నవంబర్ 29, ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో కోడుమూరు పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకుంటుందని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వచ్చే నెల 7వ తేదిన జరిగే మహా పాదయాత్ర గోడ పత్రికలను ఆయన విడుదల చేశారు. హిందూ సమ్మేళనలో భాగంగా కోడుమూరు పట్టణంలో జరిగే మహా పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ యాత్రకు అష్టాక్షరి పీఠం విజయవాడకు చెందిన శ్రీ రామానుజ జీయర్ స్వామి,శ్రీ ఆదిత్యా పరాశ్రీ స్వామిలు కోడుమూరు పట్టణంలో పర్యటిస్తున్నారన్నారు. హిందు సమ్మేళన కార్యక్రమాల ద్వారా భారత దేశానికి ఆత్మ హిందు ధర్మం,హిందూ సంస్కృతి,హిందూ సమాజంను చైతన్యం చేసి సమైక్య వాదం తీసుకురావడం లక్ష్యంగా ఎంచుకోవాలన్నారు. పట్టణంలో పంచాయతన పద్ధతిల్లో నిర్మాణాల్లో ఉన్న శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాలను సందర్శించేందుకు వస్తున్న స్వాముల పర్యటన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. అందుకే ఎంతో మహోత్తర కార్యక్రమంగా వ్యాప్తి చెందే కోడుమూరును రాబోయే రోజుల్లో పర్యటక కేంద్రంగా మారాలని ఆశాబావం వ్యక్తం చేశారు. కోడుమూరు మండంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలందరినీ మహాపాదయాత్రలో పాల్గొనాలన్నారు. స్థానిక శ్రీరాముల దేవాలయం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాల వరకు సాగే మహా పాయత్ర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పెనుమాడ రాజేశఖర్,జె.వీరేష్,శ్రీనివాసులు,ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు రమేష్ పవార్, నర్రా నాగేశ్వరరావు, సురేంద్ర, బుజ్జి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ తారుమారుపై కఠిన చర్యలు

: ప్రారంభించిన మోర్ రిటైల్

**కర్నూలు, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఆహార మరియు కిరాణా చైన్ అయిన మోర్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్, స్టాక్ మానిప్యులేషన్, మోసం చేయటం మరియు స్టోర్ లోని వస్తువులను దొంగతనం చేయటం వంటి తీవ్రమైన ఉల్లం ఘనలు కనుగొన్న తర్వాత గుంతకల్, నెల్లూరు,కర్నూలులోని తమ స్టోర్ ఉద్యోగుల్లో కొంత మందిపై కఠినమైన చర్యలు ప్రారంభించింది. అంతర్గత స్టాక్ ఆడిట్, ధృవీకరణ సమయంలో ఈ ఉల్లంఘనలను మోర్ రిటైల్ ఆడిట్ బృందం గుర్తిం చింది. దొంగతనం, మోసం మరియు నేరపూరిత నమ్మక ద్రోహానికి సంబంధించి ఈ వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత (2003) యొక్క సంబం ధిత నిబంధనల కింద పోలీసులకు ఫిర్యాదులు చేయటం జరిగింది. ఈ సంఘటనలు గుంతకల్‌లోని కసా పురం రోడ్, నెల్లూరులోని వేదాయ పాలెం మరియు కర్నూలులోని దుకాణాలలో జరిగాయి. మోర్ రిటైల్ బృందం సంబంధిత పోలీస్ స్టేషన్లలో అధికారికంగా ఫిర్యాదులు చేసింది. పోలీసు అధికారులు ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. సమగ్రత మరియు కార్పొరేట్ పాలన పట్ల తమ దృఢమైన నిబద్ధతను మోర్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ పునరుద్ఘాటించింది. కస్టమర్ నమ్మకాన్ని కాపాడుకోవటానికి, కంపెనీ ఆస్తులను రక్షించటానికి బలమైన దిద్దుబాటు చర్యలను తీసుకోవడం కొనసాగిస్తామని కంపెనీ నొక్కి చెప్పింది.

## విద్యార్థులకు భగవద్గీత శ్లోక పోటీలు



**మంత్రాలయం, నవంబరు 29, ప్రభాతవార్త;** నియోజక వర్గకేంద్రమైన మంత్రాలయం శ్రీ వైష్ణవి స్కూల్ ఆధ్వర్యంలో శ్రీ భగవద్గీత శ్లోక పోటీలు శనివారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్‌రెడ్డి అధ్యక్షతన ఈ పోటీలు నిర్వహించారు. మండల విద్యాధికారులు మొయినుద్దీన్, రాఘన్నలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన గీతా జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో అన్ని పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొన్నట్లు తెలిపారు. వీరికి డిసెంబర్ 1న బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

## ఇంటి స్థల నిర్మాణం కోసం స్థలం పరిశీలించిన తహసీల్దార్



**మద్దికెర, నవంబరు29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని జగనన్న కాలనీ ఎదురుగా ఉన్న 9 ఎకరాల భూమిని శనివారంనాడు తహసీల్దార్ గుండాల నాయక్ పరిశీలించారు. పేదలందరికీ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడంతో స్థల పరిశీలన చేసినట్లు ఆయన తెలిపారు. వైసీపీ హయాంలో ఈ స్థలంలో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని చేసిన ప్రయత్నాలు విఫలమవ్వగా, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో పంచాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఎల్ఈఏపీ డివిజన్ స్థాయి టోర్నమెంట్‌కు ఉపాధ్యాయులు ఎంపిక



**గోనెగండ్ల, నవంబరు 29, ప్రభాతవార్త :** ఎల్ఈఏపీ డివిజన్ స్థాయి ఆటల పోటీలకు శనివారం పురుష స్త్రీ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు పీఈటీ ఉపాధ్యాయులు జాకీర్‌హుస్సేన్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్ఈఏపీ టోర్నమెంట్ పోటీలలో బాగంగా మండల స్థాయిలో పురుష,స్త్రి ఉపాధ్యాయులకు పోటీలు నిర్వహించి డివిజన్ స్థాయికి ఎంపిక చేశారు. క్రికెట్ పోటీలకు 18 మంది పురుష ఉపాధ్యాయులను, త్రోబాల్ పోటీలకు 12 స్త్రి ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. డివిజన్ స్థాయి పోటీలు డిశంబరు నెల 13,14 తేదిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ, పాఠశాల హెచ్ఎం నాగభూషనం, సుంకేశ్వరి, మన్సూర్‌హుస్సేన్, మండలంలోని ప్రతి ఉన్నత పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు.

## గూడూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి



**గూడూరు,నవంబర్ 29, ప్రభాతవార్త :** కోడుమూరు సర్కిల్ పరిధిలోని గూడూరు పోలీస్ స్టేషన్‌ను శనివారం కర్నూలు డిఎస్‌పి జె.బాబు ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాత పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. డిఎస్పీ ఎంట కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ హనుమంతరెడ్డిలు ఉన్నారు.

## పులకుర్తిలో ప్రతిభను చాటిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**కోడుమూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం పులకుర్తి గ్రామంలో ప్రతిభను చాటిన 10 మంది నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. వీరంతా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివి నేడు నూతన ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో ఇక్కడి ప్రజలు ఎంతో హర్షించారు. వారి ప్రతిభను గుర్తించి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలైన శ్రీనాథరెడ్డి కుమారుడు వివాహ వేడుకల రిసెప్షన్ కార్యక్రమంలో ఉపాధ్యాయులైన సి.శివ,వి.సి గిడ్డయ్య, వై.యశ్వంత్, బి.మధు, ఆనంద్, ఎన్.దత్రాయ్య, వెంకటరమణ, రాజశేఖర్, రాజమ్మలకు శాలువ కప్పి,పూలమాలలతో ఘనంగా సన్మానించి ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామీణ ప్రాంతాలల్లో కూడా విద్యలో రాణిస్తూ గ్రామ ఉనికిని చాటడం గర్వించతగ్గ విషయమని పలువురు కొనియాడుకున్నారు. ఈ వేడుకలకు కోడుమూరు నియోజకవర్గ వైసీపీ నేతలు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్,యు.వి సత్యారెడ్డి, రఘురామిరెడ్డి, మాధవక్రిష్ణారెడ్డి, మద్దిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహేష్‌రెడ్డి,సినియర్ లాయర్ కె.యి శ్రీధర్ గౌడ్, ప్రవీణ్,రమేష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొళ్లాయి నాగేష్,వెంకటేష్. కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, జీతూరి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, దుబ్బరఘు, చేనత సంఘం నాయకులు సురేష్, పాఠశాల అద్యాపక బృందం పాల్గొన్నారు.

## తెదేపా రైతుల పక్షపాతి ప్రభుత్వం

– మండల తెదేపా అధ క్షులు బలరాంగౌడ్



**వెల్దుర్తి, నవంబర్ 29, ప్రభాతవార్త :** తెదేపా రైతుల పక్షపాతి ప్రభుత్వమని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు. వెల్దుర్తి పట్టణంలోని ముల్లావీధిలో మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష అధ్యక్షతన శనివారం రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాంగౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయంలో పంచసూత్రాలపై ఏడురోజుపాటు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవలె ప్రకటించారన్నారు. ప్రతి రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు,అధికారులు వెళ్లడం జరుగుతుందన్నారు. సిఎం ప్రకటించిన పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతుసేవా కేంద్రం సిబ్బంది అజయ్, ప్రణీత, రైతులు తదతరులు పాల్గొన్నారు

## మైనారిటీ సంక్షేమ అధికారిని కలిసిన మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్



**హొళగుంద, నవంబరు29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందకు చెందిన మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కె.జాకీర్ శనివారం కర్నూలులోని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి సబిహాపర్వీన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు నియోజకవర్గంలోని మైనార్టీల సమస్యలపై విన్నవించారు. ఆలూరు నియోజకవర్గం జిల్లా లోనే పూర్తిగా వెనుకబడిన ప్రాంతమని, ఇందులో భాగంగానే హొళగుంద మండలంలో కూడా అధికంగా మైనార్టీలు, యువకులు ఉన్నారన్నారు. ముఖ్యంగా మైనార్టీ లకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వివరించాలన్నారు. మైనార్టీ యువకు లకు ప్రభుత్వం ద్వారా విద్య, ఉపాధి, నైపుణ్యం శిక్షణ తదితర అవకాశాలను కల్పించి వారికి ప్రత్యేక శిక్షణను కల్పించి ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పించి, మైనార్టీల అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. హొళగుందలో మైనార్టీ శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని, ఈద్గా మైదానానికి సైతం కాంపౌండ్ వాల్‌ను నిర్మించి, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఇందుకు స్పందించిన జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ త్వరలోనే ఈద్గా మరియు మైనార్టీ శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించేలా వక్ఫ్ బోర్డు ద్వారా నిధులు మంజూరు చేసేలా ప్రణాళికలను వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. మైనార్టీ యువల కోసంశిక్షణ, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తామన్నారు. హొళగుంద మైనార్టీ నాయకులు కె.సద్దాం పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం



**హాలహర్వి, నవంబరు29, ప్రభాతవార్త;** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఎంఈఓ ఈరన్న అన్నారు. శనివారం మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, అలాగే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడా పోటీల్లో భాగంగా ఉపాధ్యాయులకు వాలీబాల్, క్రికెట్ షాట్‌బాల్, ఖోఖో తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన ఉపాధ్యాయులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాఉలు ఉసేని, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లెప్రసీ వ్యాధిగ్రస్తుల సర్వే సక్రమంగా నిర్వహించండి



**ఆదోనిలీగల్, నవంబరు29, ప్రభాతవార్త;** డివిజన్ పరిధిలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌లకు సంబంధించిన సిబ్బంది లెప్రసీ వ్యాధిగ్రస్తుల జరిగే సర్వేను సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఉప వైద్యాధికారిణి డాక్టర్ ఎం.వి.సత్యవతి పేర్కొన్నారు. శనివారం ఆదోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని తన కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడారు. తమ పరిధిలో 13 పీహెచ్‌సీ (ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు), 10 అర్బన్ హెల్త్ సెంటర్‌లు ఉన్నాయన్నారు. రూరల్ పరిధిలో ప్రతి ఇంటికి ఆశావర్కర్‌లు, ఏఎన్ఎంలు వెళ్లి సర్వే నిర్వహించి వారి వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పరచాలన్నారు. ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో నెలకు 10 కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్కడి వైద్యులకు సూచించారు. ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది ప్రతిఒక్కరూ నిబంధనల మేరకు సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు వచ్చిన రోగుల వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సర్వర్, నెట్‌వర్క్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాముకాటుకు సంబంధించిన మందులు తప్పకుండా పీహెచ్‌సీలో అందుబాటులో ఉండేలా అక్కడున్న వైద్యులు, ఫార్మాసిస్టులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## సమస్య మీది.. పరిష్కారం మాది



**దేవనకొండ, నవంబరు29, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటానని.. సమస్య మీది... పరిష్కారం మాది అని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. దేవనకొండ మండలానికి చెందిన కాయుష్ సోషల్ మీడియా అయిన ఇన్‌స్టా గ్రామ్ ద్వారా సమస్యను ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి తెలియజేశారు. స్థానిక సంతమార్కెట్ నుంచి రోడ్డు మూగితాత గుడి దగ్గర వరకు రోడ్డుకి ఇరువైపులా చెత్త పేరుకుని చాలా ఇబ్బందిగా ఉందని, సుమారు 40 కుటుంబాలకు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, అటువైపుగా ఉన్న పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశాడు. స్పందించిన టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి వెంటనే పంచాయతీ అధికారులతో శనివారం మాట్లాడి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి, మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భగవద్గీత పారాయణంతో మనసు ప్రశాంతత



**కోసిగి, నవంబరు 29, ప్రభాతవార్త ;** శ్రీ కృష్ణ పరమాత్ముని వాక్కుతో వెలువడిన శ్రీ మద్ భగవద్గీతను నిష్ఠతో పారాయణం చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని బ్రహ్మనిష్ఠ అవక్తనంద సరస్వతీ స్వామిజీ, శ్రీస్వాత్మనంద సరస్వతి స్వామి అన్నారు.. గీతా జయంతి సందర్భంగా శనివారం స్థానిక గీతా మందిరంలో చిన్న పిల్లలకు భగవద్గీత శ్లోకాలపై కంఠస్థ పోటీలను నిర్వహించారు. నిర్వహకులు కృష్ణమూర్తి, శ్యాంకుమార్‌దొర, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కోసిగి మండల విద్యాధికారి బాలయ్య, కుమారరాజా,బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం.రమేష్, రాజమౌళి, కస్తూరిబా పాఠశాల టీచర్‌లు హాజరయ్యారు.. స్వామిజీలు ప్రసంగిస్తూ సమస్త వైదిక గ్రంథల సారమైన భగవద్గీత ప్రతి వారికి వేద విజ్ఞానాన్ని అందిస్తుందని అభివర్ణించారు. ముందుగా గీతా మందిరంలో కొలువైన శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేకమైన పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు. 4 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులు తమ నోటినుండి కఠినమైన భగవద్గీతా శ్లోకాలు పఠించడం విశేషం. ఈ పోటీలలో 150 మంది బాలబాలికలు పాల్గొని సంస్కృత శ్లోకాలను వల్లించారు. గీతామందిరం కమిటి చిదానందప్ప కుమారులు ఎరిగేరి శ్రీనివాసులు, ఎరిగేరి వెంకోబ, కొల్లి రామకృష్ణశెట్టి, కొల్లి పార్థసారధి, సత్యనారాయణశెట్టి, ఎరిగేరి కోసిగమ్మ, రిటైర్డ్ విఆర్‌వో వెంకటరెడ్డి, ముకుంద కృష్ణమూర్తి, బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం. రమేష్, డాక్టర్ గోపాల్, బండారి రంగస్వామి, నారాయణ, గిరిబాబు, సాయికుమార్, సురేష్ పాల్గొన్నారు.

## గోవింద నామ స్మరణంతో శ్రీ తిరుమలేశ్వర స్వామి రథోత్సవం..



**దొడ్డి(కోసిగి), నవంబరు 29, ప్రభాతవార్త :** గోవింద నామ స్మరణంతో భక్తులు జయ జయ ధ్వనులు పలుకుచుండగా శ్రీ తిరుమలేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు..శనివారం రాత్రి మండల పరిధిలోని దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలేశ్వర స్వామికి కార్తీక మాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి గుడి నుండి సుమారు 50 మీటర్లు వరకు రథంను లాగి ఘనంగా రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవంలో ముందుగా రథం కదులుచుండగా భక్తులు పురుషులు తమ అంగీలను విప్పి నేలపై రథం ముందు పొర్లు దండాలు పెడుతూ తమ మొక్కులను తీర్చుకున్నారు.. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి ఈ రథోత్సవానికి ప్రత్యేకంగా హాజరయ్యారు. రథం ముందు ఇలా పొర్లు దండాలు పెట్టితే తమకు ఏలాంటి రోగాలు రావని, ముఖ్యంగా జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదుగేందుకు అవకాశం ఉందని భక్తులు తెలిపారు.. అంతేకాక రథం లాగుతుండగా ప్రతి ఒక్కరు బొరుగులను రథంపైకి విసిరి తమ భక్తిని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ దొడ్డి నరసన్న, ఎంపీపీ లవకుశ ఈరన్న, నాడిగేని నాగరాజు, మల్లికార్జున గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట



**మంత్రాలయం, నవంబరు29, ప్రభాతవార్త;** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసినట్లు టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సోదరులు మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సింగరాజనహళ్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతిరైతు ఇంటికి తిరిగారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అర్హులైన రైతులకు సంక్షేమ పథకాలు అందకుంటే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతిరైతుకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ బసప్ప, గంగన్న, ఉసేని, జగన్నాద్ నరసింహులు, చావడి వెంకటేష్, లక్ష్మయ్య, పవన్, పోలి వీరేష్, పోలి శివ పాల్గొన్నారు.

## సచివాలయాల్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలి

**దేవనకొండ, నవంబరు29, ప్రభాతవార్త;**



సచివాలయాల్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలని శనివారం జనసేన నాయకులు కటిక ఉచ్చీరప్ప, భూసల రామాంజనేయులు, బొడ్డు నాగరాజు, చిన్న డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనకొండ గ్రామ సచివాలయం–1లో కంప్యూటర్ డిజిటల్ అసిస్టెంట్ సిబ్బంది లేకపోవడం వల్ల సచివాలయం–2 సిబ్బంది ఈ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ సిబ్బంది కొరత తీర్చి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని కోరారు. స్పందించిన డిప్యూటీ ఎంపీడీఓ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

# నీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**ప్యాపిలి నవంబర్ 29 ప్రభాతవార్త:**
ప్యాపిలి మండలంలో నీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా నీటితో నింపిన ప్యాపిలి మండలాల్లోని అబ్బిరెడ్డిపల్లి, వెంగలాంపల్లి, పిఆర్ పల్లి, గుడిపాడు, చంద్రపల్లి హుసేనాపురం గ్రామాలకు సంబంధించి నచెరువులు, ట్యాంకులను డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి రైతుల సాగు అవసరాలు, నీటి అందుబాటు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో సాగు నీరు, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రైతుల అభ్యర్థనలకు అనుగుణంగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులుండగా, అందులో నంద్యాల జిల్లాకు చెందిన 35 చెరువుల్లో ఏడు చెరువులకు హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా నీరు అందక పోవడంతో ప్రత్యక్ష పరిశీలన చేపట్టినట్టు వివరించారు. నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. మండలాల వారీగా చెరువుల నింపుదల, వాటికి నీటి సరఫరా పరిస్థితులపై మైనర్ ఇరిగేషన్ అధికారులతో సమీక్షించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు ఉన్న అడ్డంకులు తొలగించి రైతులకు సాగునీరు నిరంతరాయంగా అందేలా చర్యలు వేగవంతం చేయాలని మైనర్ ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చెరువుల చుట్టుపక్కల పెరిగిన ముళ్ల కంచెలు, అడవి చెట్ల తొలగింపుకు ప్రత్యేక నిధులు కేటాయించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. చెరువులను సుందరీకరించి, గ్రామాల పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. దాదాపు 120 గ్రామాలకు చెరువులు సమీపంలో ఉన్నప్పటికీ కొన్ని చోట్ల తాగునీరుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించినట్లు పేర్కొన్నారు. అందుకు అవసరమైన నిధుల అంచనాలను మైనర్ ఇరిగేషన్ శాఖ సిద్ధం



చేయాలని ఆదేశించారు. గ్రామాలకు తాగునీరు అందుబాటులోకి వచ్చేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువులన్నీ నింపుకోవడం ద్వారా వాటర్ టేబుల్ పెరగడంతో పాటు బోర్లు కూడా రీఛార్జ్ అవుతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి కోసం నీటి వనరుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ నరసింహులు, తాహసిల్దార్, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, తుప్పల శ్రీనివాసులు, ఖాజా పీరా, లక్ష్మీనారాయణ యాదవ్, గొల్ల రామ్మోహన్, తాసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

# నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాం - మంత్రి టీజీ భరత్

**కర్నూలుహాస్పిటల్, నవంబర్ 29, ప్రభాతవార్త :**
కర్నూలు నగరాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ఇటువంటి సమయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారం తగదని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 18, 8, 45వ వార్డుల్లో మొత్తం రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి శంకుస్థాపనలు నిర్వహించారు. వార్డుల్లో ప్రారంభించిన పనులు 18వ వార్డు జొహరపురం క్రైస్తవ స్మశాన వాటికలో రూ.18 లక్షలతో మోలిక వసతుల పనులు 8వ వార్డు పెద్ద పడఖాన-దండేగేరి ప్రాంతాల్లో రూ.62 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణం 45వ వార్డు వెంకటరమణ-ప్రేమ్‌నగర్ కాలనీల్లో రూ.49 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం మంత్రి భరత్ మాట్లాడుతూ, "పండ్లు కాసే చెట్టుపైనే రాళ్లు పడతాయి. పనిచేస్తున్న మాపైనే అవాస్తవాలు ప్రయోగిస్తున్నారు" అని అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు



నగర అభివృద్ధికి కీలకమని, ఏ-బి-సి క్యాంపుల్లో ప్రజలు సహకరించాలని కోరారు. గతంలో కర్నూలు అభివృద్ధి కోసం ఎవరూ కేంద్ర మంత్రులను కలవలేదు కానీ, తాము ఎక్కడ ఉన్నా కర్నూలు గురించే ముందుగా ఆలోచిస్తామని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగపడుతుందని, ప్రజల మద్దతు కూటమి ప్రభుత్వంపై కొనసాగాలని కోరారు. కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్న అవాస్తవాలను కోర్టుల్లోనే ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఓర్వకల్లులో వేల కోట్ల పెట్టుబడులు, వేలాది యువతకు ఉపాధి అవకాశాలు వస్తున్నా కొందరు అసూయతో విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత పాలకులు మోలిక వసతులను విస్మరించారని, ప్రస్తుతం తాము ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధి కూడా తమ ప్రభుత్వ హయాంలోనే చేపట్టామని గుర్తుచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు పరమేష్, మాణిక్యమ్మ, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్లకు.. రూ.105.66 కోట్లు

**: త్వరలో టెండర్లు పనుల ప్రారంభం**

**కర్నూలు, నవంబర్ 29, ప్రభాతవార్త :**
జిల్లాలో పాడైపోయిన రోడ్ల మరమ్మత్తు మరియు నిర్మాణ పనుల కోసం రోడ్లు-భవనాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.105.66 కోట్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. జిల్లాలో 222.18 కి.మీ పొడవుతో ఉన్న రోడ్లకు సంబంధించిన 30 పనులకు ఈ నిధులు కేటాయించబడ్డాయి. ఇందులో భాగంగా ధనాపురం-హుళగుంద రోడ్ (25.80 కి.మీ) నిర్మాణానికి రూ.13.70 కోట్లు, బైచిగేరి-పెద్దకడుబూరు రోడ్ (13.750 కి.మీ) నిర్మాణానికి రూ.6.40 కోట్లు, ఎమ్మిగనూర్-మాలపల్లి-కోసిగి రోడ్ (12.00 కి.మీ) నిర్మాణానికి రూ.7.40 కోట్లు మంజూరు అయ్యాయి. త్వరలోనే ఈ పనులను ప్రారంభించేందుకు టెండర్లు పిలుస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, నిర్దేశిత కాలంలో పనులు పూర్తి చేసేలా రహదారులు-భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి. మహేశ్వర రెడ్డికి తగిన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

## బైచిగేరి లో.. రైతన్న మీ కోసం.



**ఆదోని రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త :**
రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం" కార్యక్రమం బైచిగేరి గ్రామంలో మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్, మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం ముఖ్యఅతిథిగా కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు తిక్క రెడ్డి , రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించి పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. అలాగే వ్యవసాయ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతులకు అవసరమైన పరికరాలు, సహాయాలు సమయానుసారంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, ఎల్ ఎల్ సి టీవీ చైర్మన్ రామస్వామి, జై శంకర్, రంగన్న, ఆదోని టౌన్ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, బసవరాజు, నాగరాజు, రమేష్, ధన సింగ్, రాముడు, సదేష్, భగవాన్ సింగ్, హనుమాన్ సింగ్, వీరసింగ్, లక్ష్మన్న, బాలు, రాజబాబు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

**సి బెలగల్ నవంబర్ 29 ప్రభాతవార్త :**



కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సి.బెళగల్ పోలీస్ స్టేషన్ శనివారం వార్షిక తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా రికార్డులను కేసు నమోదు వివరాలను వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింక్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై వేణుగోపాల్ రాజుకు సూచించారు స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు ఈయన వెంట కోడుమూరు సిఐ తబ్రేజ్ డీఎస్పీ సిసి జయరాం పోలీస్ సిబ్బంది ఉన్నారు

## హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగానికి ఏమైనా ఉత్తర్వులు వచ్చాయా..?



**కర్నూలు అర్బన్ నవంబర్ 29 ప్రభాతవార్త :**
లక్ష కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి దుర్వినియోగం చేస్తున్నారనీ, అమరావతి పేరుతో ఇన్ సైడ్ ట్రేడింగ్ పాల్పడుతున్నారనీ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాజధాని పేరుతో చంద్రబాబు మరో దోపిడీకి పాల్పడుతున్నారనీ, కూటమి ప్రభుత్వ క్యాబినెట్ లో 44,600 ఎకరాల కోసం ఆమోదం చేశారు. కర్నూలులో ప్రభుత్వ క్వార్టర్స్ ను ఖాళీ చేయించి హైకోర్టు బెంచ్ పేరుతో కూటమి నేతలు దోచుకోవాలని చూస్తున్నారనీ తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగానికి ఏమైనా ఉత్తర్వులు వచ్చాయా అని నిలదీశారు. ల్యాండ్ పుల్లింగ్ పేరుతో 98,500 ఎకరాలను కూటమి ప్రభుత్వం సేకరిస్తుంది. దీనిని చూపించి 1.40 లక్షల కోట్ల అప్పులను కూటమి ప్రభుత్వం తీసుకొస్తుంది. ఈ అప్పులతో ప్రజలపై 25 వేల కోట్ల రూపాయలు వడ్డీ భారం పడుతుందనీ తెలిపారు. ఈ విషయాలన్ని ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్లు వైసిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు

# టిడిపి వర్సెస్.. వైసీపీ కౌన్సిల్

**ఆదోని నవంబర్ 29 ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత మా కాలనీ అభివృద్ధి చెందలేదని వైసిపి కౌన్సిలర్ లక్ష్మీ అన్నారు. దీనికి దీటుగా టిడిపి కౌన్సిలర్ పార్వతి కౌన్సిల్ వైసిపి ప్రభుత్వందే కదా మీరు అభివృద్ధి చేసుకోవచ్చు కదా మా పైన ఎందుకు విరుచుకు పడుతున్నారని అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ లోకేశ్వర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాలాజీ మాట్లాడుతూ జల హారతి కార్యక్రమం చేపడితే కనీసం కౌన్సిలర్లు కూడా సమాచారం ఇవ్వరని మునిసిపల్ కమిషనర్ ని తప్ప పట్టారు. మున్సిపల్ కమిషనర్ సమయం లేదని సమాధానం ఇచ్చారు. అనంతరం కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ప్రజల సొమ్ము ఖర్చు పెట్టడానికి అయితే సమయం ఉంది కానీ కౌన్సిలర్లకు తెలపడానికి మాత్రం సమయం ఉండదని అన్నారు అమరావతి నగర్ లో టాయిలెట్లు మరియు భీమ రెడ్డి కాలనీ ఉర్దూ పాఠశాలలు భూమి పూజ ఎమ్మెల్యే పర్సనల్ చేతుల మీదుగా చేశారని పనులు మాత్రం లక్ష్యం చేస్తున్నారని పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు అధికారులు తెలపాలని కోరారు ఇందుకుగాను పూర్తిస్థాయి సమాచారం తెలుసుకొని తెలియజేస్తామని అధికారులు సమాధానం ఇచ్చారు అనంతరం 12 అంశాలను కౌన్సిల్లో చదివి వినిపించారు ఇందులో 11



అంశాలు ఆమోదం తెలుపుగా ఒక అంశాన్ని మాత్రం తిరస్కరించారు. మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం కౌన్సిలర్ అందరు కలిసి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి వింత పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి కి అందజేశారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి వైస్ చైర్మన్లు. కౌన్సిలర్లు. కలిసి జిల్లా సాధన కోసం చేస్తున్న దీక్ష దగ్గరకు వెళ్లి మద్దతు ప్రకటించారు.

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు అన్ని విధాల న్యాయం చేస్తాం..: జిల్లా కలెక్టర్

**నంద్యాల, నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన బాధితులకు జిల్లా యంత్రాంగం సహకారం అందించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, వెంకటేష్ నాయక్, మురళి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ-ఎస్టీ కేసుల విషయంలో బాధితుల పట్ల అధికార యంత్రాంగం తక్షణ స్పందనతో ముందుకు రావాలని సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, మందులు అందకపోతున్నాయన్న సభ్యుల ఆందోళనపై స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం నుంచి



600 రకాల మందులు నిరంతరాయంగా సరఫరా అవుతున్నందున మందుల కొరతను తక్షణమే నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత ప్రభుత్వం ఆమోదం తెలిపిన 125 విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను మార్చ్ 31లోపు పూర్తి స్థాయిలో ప్రారంభించే దిశగా పనులు జరుగుతున్నాయని వివరించారు. గర్భిణీ స్త్రీల డెలివరీల విషయంలో అధిక శాతం సిజేరియన్ చేస్తున్న మూడు ప్రైవేటు ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 54 శాతం వరకు సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2025 వరకు 343 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదై, 570 మంది బాధితులకు రూ. 7.84 కోట్లు పరిహారం అందించామని చెప్పారు. అలాగే సెప్టెంబరు 2025 నుంచి నవంబరు 2025 వరకు 22 ఎఫ్ఐఆర్లు నమోదై, 69 మంది బాధితులకు రూ. 90.12 లక్షలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. సఫాయి కర్మచారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మహానంది దేవస్థానంలో ఔట్సోర్సింగ్ స్కావెంజర్లకు వేతనాలు ఇవ్వడం లేదన్న సభ్యురాలు చెన్నమ్మ అభ్యర్థనపై కలెక్టర్ స్పందిస్తూ తాను స్వయంగా మహానంది దేవస్థానాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సఫాయి కర్మచారులకు బ్లౌజులు, మాస్కులు, సబ్బులు, ఆయిల్, చెప్పులు తదితర అవసరమైన రక్షణ సామగ్రిని అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు...ఎఫ్ఐఆర్ నమోదు విషయంపై బాధితులు స్వయంగా ముందుకు రాకపోవడం ఒక కారణమని, పోలీసులకు తెలిసిన కేసులన్నింటినీ క్షేత్రస్థాయిలో విచారణ చేసి న్యాయం జరిగేలా చూసుకుంటామని ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు

# మల్లన్న భక్తాదుల మనోభావాలు దెబ్బతీస్తున్న అటవీశాఖ..!

**: ఎప్పుడు పడితే అప్పుడు పాదయాత్రగా అనుమతించం**

**: ఆ పాదయాత్రను అడ్డుకునే హక్కును ఎవరు ఇచ్చారంటూ అటవీశాఖపై అగ్రహం**

**ఆత్మకూరు, నవంబర్29, ప్రభాతవార్త:**
దేశంలోని ఎంతో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రానికి ఇతర రాష్ట్రాల నుంచి మల్లన్న స్వామి ఆశీస్సుల కోసం శివస్వాములు మాలధారణ ధరించి భక్తిని చాటుకునే విదంగా నల్లమల అడవి మార్గంలో ఎన్నో దశాబ్దాల నుంచి పాదయాత్రగా తరలి వెళ్తున్నారు. అటవీశాఖ అధికారులు ప్రతి సంవత్సరం మల్లన్న స్వామి భక్తాదుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అటవీశాఖ అధికారుల పనితీరు మానుకోవాలని శివస్వాములు గతరాత్రి నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శివాలయం ముందు పెద్దఎత్తున్న మల్లన్న శివస్వాములు నిరసన వ్యక్తం చేశారు. అటవీశాఖ అడ్డంకులు చెబుతూ హిందువుల మనోబావాలు దెబ్బతీయం సరైందికాదని అన్నారు. సంప్రదాయంగా ఎన్నో శతాబ్దాల కాలం నుంచి శ్రీశైలం పాదయాత్రగా కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తాదులు ఈ నల్లమల అటవీ ప్రాంతం మీదుగానే పాదయాత్రగా తరలి వెళ్లారని గుర్తు చేశారు. కార్తీకమాసం పురష్కరించుకోని శివస్వాములు అయప్పస్వామి భక్తులు కలిసికట్టుగా పాదయాత్రగా వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి రావడం జరిగిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విదంగా అటవీశాఖ అధికారుల పనితీరు బాగలేదంటూ మండిపడ్డారు. నిరసన జరుగుతున్న విషయాని తెలుసుకున్న ఆత్మకూరు అర్బన్ సిఐ డి.రాము వెంట ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిని తీసుకోని వెంకటాపురం శివాలయం దగ్గరకు వెళ్లగా నిరసనతో రగిలిపోతున్న మల్లన్న భక్తులకు సిఐ సర్దిచెప్పడంతో ఆ సమస్యకాసా సర్దిమనిగింది. అటవీశాఖ ఉన్నతాధికారులకు సిఐ చరవాణి ద్వారా మాట్లాడడంతో శివస్వాములకు శనివారం తెల్లవారు



జాము నుంచి పాదయాత్రగా అవకాశం కల్పిస్తామని చెప్పడంతో శివస్వాములు నిరసన విరమించుకన్నారు. పాదయాత్రగా వెళ్తున్న క్రమంలో అటవీశాఖలో ప్లాస్టిక్ వ్యర్థలు, అగ్గి వంటి ప్రయోగాలు చేయవద్దని సూచించారు. అటవీశాఖ అధికారులు ఇచ్చిన సలహాలు సూచనలు మేరకు శివస్వాములు శ్రీశైలం మల్లన్న స్వామి చంతకు పాదయాత్రగా తరలి వెళ్లారు.

## కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్

**కర్నూలు నవంబర్ ప్రభాతవార్త ప్రతినిధి**
జిల్లా న్యాయమూర్తుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి. స్థానిక జిల్లా కోర్టు లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ 13 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న సివిల్ మరియు రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను డిసెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్లను చేసి ఎక్కువ కేసులు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల న్యాయమూర్తులు పాల్గొన్నారు.



## హిట్ అండ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశము

**కర్నూలు నవంబర్ ప్రభాతవార్త ప్రతినిధి:**



సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, బి. లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్ నందు ఖిఖిహిట్ అండ్ రన్ కేసులపై శనివారం డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్ఖిఖి నిర్వహించడం జరిగినది. కర్నూలు, మరియు నంద్యాల జిల్లాల్లోని హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల వేగవంతమైన ప్రక్రియకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీలతో సమన్వయం చేసుకొని హిట్ అండ్ రన్ కేసుల క్లైముల వేగవంతమైన ప్రక్రియ కోసం మరియు జనరల్ ఇన్సూరెన్స్‌కు క్లైములను సమర్పించడం కోసం రెవిన్యూ, పోలీస్ మరియు బీమా కంపెనీలతో సమన్వయం చేసుకోవాలని అలాగే హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు లేదా వారిపై ఆధారపడిన వారికి అర్హత ప్రకారం పరిహారం చెల్లింపు జరిగేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్స్, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్, డిటి ఆర్ బి అధికారులు, డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

## కారు ప్రమాద బాధితులను పరామర్శించిన.. టి.జి.భరత్ భరత్ జిల్లా కలెక్టర్

**కర్నూలు , హాస్పిటల్ నవంబర్ 29 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన కారు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి టి.జి.భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఉదయం రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాజువాలిటీ విభాగాన్ని సందర్శించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర కారు ప్రమాద ఘటన లో గాయపడ్డ కర్ణాటక రాష్ట్ర కొల్లార్ జిల్లా బంగారు పేట వాస్తవ్యులు , ఒకే కుటుంబానికి చెందిన గంగమ్మ వయసు 55 సంవత్సరాలు మరియు చేతన్ కుమార్ వయసు 25 సంవత్సరాలు చికిత్స పొందుతున్న వారికి అందుతున్న చికిత్స వివరాల గురించి డాక్టర్ల తో అడిగి తెలుసుకున్నారు. వారికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. ఈ పర్యటనలో సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఆర్ ఎమ్ పద్మజ , ఆర్ ఎం డా.వెంకటరమణ , డిసిహెచ్ఎస్ జఫరుల్లా, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

## పీఎంఏవై-2.0 చివరి అవకాశం

**: అర్హత ఉన్న ఇల్లు లేని గ్రామీణ ప్రజలు నవంబర్ 30లోపునమోదు చేసుకోవాలి**

**: అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశాలు**

**కర్నూలు, నవంబర్ 29, ప్రభాతవార్త :**
పీఎంఏవై-2.0 గ్రామీణ్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగి, ఇల్లు లేని వారు నవంబర్ 30లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. ఈ తేదీ తర్వాత నమోదు చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం ఉన్నవారైనా, లేకపోయినా సంబంధిత సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పథకం కింద అర్హత సాధించిన వారికి ప్రభుత్వం రూ.1.80 లక్షలకు మించి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వివరించారు. ఆయా మండలాల ఎంపీడీవోలు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అర్హులైన, ఇల్లు లేని వారి పేర్లను పూర్తిస్థాయిలో నమోదు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రజలు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## భూమి తగాదాలపై ఆర్డిఓ కార్యాలయం వద్ద హత్యాయత్నం

**కర్నూలు అర్బన్ నవంబర్ 29 ప్రభాతవార్త :**



కర్నూలు రూరల్ ఆర్డిఓ కార్యాలయం దగ్గర హత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు రవి గౌడు తెలిపారు. బాధితుడు రవిగాడు మాట్లాడుతూ పి. రుద్రవరం గ్రామానికి చెందిన 608 హెచ్ సర్వే నెంబర్ లోని భూవివాదం కారణంగా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ కు కంప్లైంట్ చేశానని ల్యాండ్ విషయమై నోటీసులు ఇచ్చారని అందుకే అధికారులను కలవడానికి వచ్చానని, విషయం తెలుసుకొని ఆర్డిఓ కార్యాలయం ఎదుట ప్రత్యర్థులు తనపై ఇనుప రాడ్లతో గురునాథ్, గోపాల్ వారి అనుచరులు హత్య చేసేందుకు పాల్పడ్డారని కర్నూలు మండలం భూపాల్ నగర్‌కు చెందిన రవి గౌడ్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారనీ తెలిపారు.

## మూగబోయిన అమూల్య కుటుంబం

**- అశ్రునయనాల నడుమ అమూల్య, చిన్నారి సహార్ష్‌ల అంతిమయాత్ర..**

**- బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలంటున్న తల్లితండ్రులు..**

**వెల్దుర్తి, నవంబర్29, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన రామక్రిష్ణ, రమా దేవి దంపతుల కుమార్తె అమూల్యను సత్యసాయి జిల్లా రామగిరి మండల డిప్యూటీ తహశీల్దార్ రవికుమర్‌కు రూ.50లక్షలకు పైగా, 50 తులాల బంగారం ఇచ్చి 2020లో వివాహం చేసినట్లు సమాచారం. అమూల్య, రవికుమార్‌లకు సహర్ష్ అనే మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కొద్దిరోజులు అన్యోన్యంగా ఉన్న వీరి కుటుంబంలో కలహాలు మొదలయ్యాయి. ఇటీవలె గొడవ పడి పుట్టింటికి వెళ్లిన అమూల్యను రెండు రోజుల క్రితం తల్లి వారు నివాసముంటున్న అనంతపురం నగరంలో వారి ఇంటివద్ద వదిలి సరు కోవాలని నచ్చజెప్పి వచ్చింది. అయితే ఇంతలోనే ఈనెల27న గురువారం రాత్రి అమూల్య(30) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం, చిన్నారి సహార్ష్(3)గొంతు కోయబడి చనిపోయిన వార్త వినాల్సి వచ్చిందని వారు కన్నీరు మున్నీరయ్యారు. శుక్రవారం వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తల్లితండ్రులకు అప్పగించారు. వారు ఆ మృతదేహాలను వెల్దుర్తికి తీసుకువచ్చారు. వెల్దుర్తిలో వీరు రంగస్థల కళాకారుడు వెల్దుర్తి వెంకటనర్సు నాయుడు, టీచర్ కేశన్న కుటుంబీకులు కావడంతో వారి బంధువులంతా ఈ మరణవార్తను విని కన్నీటి పర్యంతమయ్యారు.